ప్రజాశక్తి

Vol. 2, no. 113

(Apr. 28, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 113

(Apr. 28, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486
4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 28—4—47 సోమవారం [సంచిక 113

ఆంగ్లో ఇండియన్లు భారతీయులే

న్యూఢిల్లీ, ఏప్రెల్ 26

ఆంగ్లో ఇండియన్లను, యూరపియన్లుగా లెక్కలలో రిజిస్టర్ చేసుకోమని ఉద్యోగులు ప్రోత్సహిస్తున్నారట. అఖిల ఇండియా ఆంగ్లో ఇండియన్ నాయకుడు ఒక ప్రకటన చేశారు.

"ఆంగ్లో ఇండియన్లు భారతజాతికి చెందినవారు. యూరపియన్లలో వారు చేరరు. యూరపియన్లుగా రిజిష్టరైనవారికి భారత ప్రభుత్వం ఏ అవకాశమూ ఇవ్వదు" ఈ సంగతిని గ్రహించమని కోరారు.

వివాహసమయంలో పోలీసుదాడి

కాజ, ఏప్రెయల్ 26

దివితాలూకా రైతుసంఘాధ్యక్షుడయిన వల్లభనేని కృష్ణారెడ్డిగారి కుమార్తె వివాహం నిన్న 24 వ తేదీకి నిర్ణయింపబడింది. ఆ సమయంలో దాడి జరిపి కృష్ణారెడ్డి దొరుకుతాడని చల్లపల్లి జమీందారు తొత్తులనుకున్నారు. ఆవేళ 20 మంది పోలీసులతోను, సబ్ ఇన్‌స్పెక్టరుతోను కలిసి కృష్ణారెడ్డి ఇంటిమీదదాడిచేశారు. తలితండ్రులను, బండారు వెంకయ్యను అరెస్టుచేసి తీసుకువెళ్ళారు.

నిరంకుశ ప్రభువులకు పటేల్ అభయం

సంస్థాన ప్రజామహాసభ తీర్మానాలు రాసిరాయకనే కొట్టివేతలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ఈరోజు సర్దార్ పటేల్ రెండు ముఖ్యమైన ప్రకటనలు చేశారు. ఒక ప్రకటన రాజ్యాంగసభలో చేరవలసిందని, భయపడకండని సంస్థానాధిపతులకు అభయమిస్తున్నది. రెండవదానిలో, సరిహద్దు మంత్రివర్గం దౌర్జన్యానికిలొంగి రాజీనామా ఇస్తుందనుకోవడము వట్టి అబద్ధమని, కొత్త ఎన్నికలు పెట్టడం అసంభవమని పటేల్ ప్రకటించాడు.

సంస్థానాధిపతుల గూర్చి పటేల్ ఇలా ప్రకటించాడు:

"భారతదేశంలో అతివేగంగా జరుగుతున్న సంఘటనలతో తల్లడిల్లు చెందుతున్న సంస్థానాధిపతులు, తమ ప్రజల ప్రతినిధుల సత్యాగ్రహాలు కొన్నిటిని విని బెదిరిపోవద్దు. ఇలా చీకాకుపడిగాని, కోపపడిగాని, తమ విర్ణయాన్ని విచక్షణలేకుండా చేయకుండని హృదయపూర్వకంగా విజ్ఞప్తిచేస్తున్నాను. దేశభక్తితో, జాతీయదృష్టితో యావత్ సమస్యను పరిశీలించాలి. కాంగ్రెస్ చూపుతున్న మైత్రిని గ్రహించడమే ప్రయోజనకరమని వారు గ్రహించాలి.

నిరంకుశ ప్రభువులపై కాంగ్రెసుకు మమకారమట

"సంస్థానాధిపతులపై స్నేహభావంతప్ప శత్రుభావం కాంగ్రెసుకు ఎన్నడూ లేదు. సంయుక్తభారతంలో బ్రిటిష్ ఇండియాకూ, సంస్థానాలకూ పరస్పర సంబంధాన్ని పరిష్కరించడంలో ఆ సంగతి రుజువయింది. అన్యోన్య సద్భావంతో కొన్ని విషమ సమస్యలు పరిష్కారమయ్యాయి. దానిని త్రోసిపుచ్చకుండా అనుసరించాలి. ఇలాంటి దృక్పథంతోనే మనంపనిచేసి, రెండువైపులా దేశభక్తితో పనిచేస్తే స్నేహపూర్వకమైన సమాధానం, రాజీ ఫలించక తప్పదు.

రాజ్యాంగసభలో చేరమని ప్రార్థన

"కొచ్చిన్ మహారాజా ఇలాంటి సమయములో తన సోదరప్రభువులకు రాజనీతియుతమైన దారిచూపాడు. ఆయన బోధలను నిష్కల్మషదృష్టితో ఆలోచించి అనుసరించమని విజ్ఞప్తి చేస్తున్నాను. విదేశ పాలకులనుండి అధికారాన్ని సంయుక్త భారతదేశానికి అప్పగించగల సంస్థ రాజ్యాంగసభ ఒక్కటే. అందులో చేరి దానిని బలపరచండి. భావిభారతం ఏ ఒక్క సంస్థకుగాని, పార్టీకిగాని హక్కుభుక్తం కాదు. దాని నిర్మాణంలో సంస్థానాధిపతులు, వారి ప్రజలు అన్నివర్గాలవారూ తమ భాగం, తాము గ్రహించాలి.

"అందరి హృదయాలలోను ప్రజ్వరిల్లుతున్న దేశభక్తిని కర్తవ్యాన్ని విస్మరించి వేరుగా ఏలిస్తే దేశ సౌభాగ్యం మనలను క్షమించదు. ప్రపంచమంతా మనవేపు చూస్తున్నది. వారికి ఆశాభంగం కలిగించకండి."

"ఆ పద్ధతికి వ్యతిరేకమైన వారంతా మా మిత్రులే. పంచాయితీరాజ్యం ఏర్పరచాలనే నరేంద్రులు మా ఆదరానికి పాత్రులవుతారు. అందుకు వ్యతిరేకించేవారిని ప్రతిఘటించడం మా కర్తవ్యం. అయినా వారికి చెరుపుచేయం. వారితో సహాయ నిరాకరణం చేస్తాం, వారొకరోజైనా ఉండలేరు.

కొత్తపద్ధతికి దిగండనిసలహా

"ఇప్పటికీ సంస్థానాధిపతులంటే ప్రజలకు కొంత అభిమానమున్నది. నరేంద్రులు వారి విశ్వాసప్రేమలను సంపాదించుకోవాలి. ఇంగ్లాండురాజులా ఉండాలి. ఇప్పటిపద్ధతిలో రాచరికం సాగదు. తమ కళ్ళయెదుటనే సూర్యుడు క్రుంకని సామ్రాజ్యం అంతరిస్తున్నది. దీనిని కొందరు రాజులు గ్రహించారు"

తర్వాత బయపురం సంస్థానం రాజ్యాంగసభలో చేరినందుకు అభినందించి, వారు తమ రాజ్యాంగం కూడ ప్రజానుమతంగా తయారు చేసుకోవాలన్నారు.

"కాలధర్మాన్ని రాజులు గ్రహించకపోతే ప్రకృతి తనపని తాను నెరవేరుస్తుంది. ఎవరిపైనా దయచూపదు. రష్యారాజులకు పట్టినగతి వారికి పట్టవచ్చును. వారు నివసిస్తున్న ఇల్లు శిధిలమవుతున్నది. దానిని వారు త్రోసివేయకపోతే అది తమమీదపడి అణచివేస్తుంది." అని ముగించారు.

రాజ్యాంగసభ ప్రతినిధులు

కోటాసంస్థానమహారాజా రాజ్యాంగసభకు ప్రతినిధిని పంప నిశ్చయించాడట. కాశీ కొండలు, త్రిపుర, మణిపురసంస్థానాలు కలిసి ఒకప్రతినిధిని నామినేట్ చేశాయట.

జయకర్ రాజీనామా

జయకర్ రాజ్యాంగసభకు రాజీనామా నిచ్చాడని తెలుస్తున్నది.

సరిహద్దు మంత్రివర్గం రాజీనామా ఇవ్వదు - పటేల్

సరిహద్దురాష్ట్ర పరిస్థితిపై సర్దార్ పటేల్ ఇలా ప్రకటించాడు.

"సరిహద్దుమంత్రివర్గం రాజీనామాఇవ్వకతప్పదని, కొందరు బాధ్యతగల లీగు నాయకులు ప్రకటించడం విచారకరం. మంత్రివర్గం పతనం కావడమో, కొత్తఎన్నికలు జరగడమో తప్పదని అమాయక ప్రజలను నమ్మించ జూస్తున్నారు. బౌరజ [illegible] ఇవ్వాలనే బురఖాతో మంత్రివర్గాన్ని బలాత్కారంగా దౌర్జన్యంతో లొంగదీయజూస్తున్న ఉద్యమానికి ఈవిధంగా బలం చేకూర్చాలని వారి ఆశ.

పాతవి మరచిపోయారు

భాజీయాలు జ్ఞాపకముందనేమో. అందులోను అవి కొత్తకష్టం కలిగించేదయితే పాత అవజయాలను జ్ఞాపకం చేసుకోరు. ఒక ఏడాదిక్రిందటే పాకిస్తాన లేక హిందూస్థాన అన్న సమస్యపై లీగు మహా అపజయాన్ని పొందింది. అన్ని అవకాశాలను ఉపయోగించుకొని అధికార, అనధికార సహాయం తీసుకున్నప్పటికీ పఠాన్లు స్పష్టంగా హిందూస్థాన్ కావాలని తమ అభిప్రాయం ప్రకటించారు.

"అధిక సంఖ్యాకులు ఓర్పు వహించి దౌర్జన్యపద్ధతులకు దిగకపోవడంతో కేవలం పట్టణాలలో మాత్రమే ఉన్న ఏ కొద్దిమందో దీనిని అవకాశంగా తీసుకోవచ్చు. కాని, ఈచట్టవిరుద్ధపద్ధతులతో ప్రజామంత్రివర్గాన్ని [illegible] విషయాన్ని తుపాకిగుళ్ళతో, పశుబలంతో, బాధ్యతలేని లీగు నాయకుల అడియాసలతో త్రోసిపుచ్చగలమనుకోవడం తెలివితక్కువ.

దౌర్జన్యానికి లొంగం

"ఈ తప్పుడు ప్రకటనలమచూచి, నిరాశ-నిస్పృహలు చెందకండని ప్రజలను కోరుతున్నాను. సరిహద్దు మంత్రివర్గం ప్రజల వోట్లతో ఏర్పడింది. ఎన్ని కుట్రలు, దౌర్జన్యాలు, దుష్ప్రచారాలు చేసినప్పటికీ పదవీత్యాగం చేయదు. నిరంకుశ రాజ్యానికిగాని, రౌడీతనానికిగాని అధికారం అప్పగించము."

సంస్థానాధిపతుల పాలన బాగులేదు

ఆచార్య కృపలానీ ప్రసంగం

జయపూర్, ఏప్రిల్ 25

ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య కృపలానీ ఇలా ఉపన్యసించాడు:

"కాంగ్రెసుకు వ్యక్తిగతంగా సంస్థానాధిపతులపై విరోధంలేదు. కాని సంస్థానాలలో వున్న రాజ్యపద్ధతికి వారు విరుద్ధం. ఆ పద్ధతి పేదలను నిరుపేదలచేస్తున్నది. బ్రిటిష్ ప్రభువులకుగాని, సంస్థానాధిపతులకుగాని మేము చెరుపు చేయము. సామ్రాజ్యవాదాన్ని, సంస్థానాలలో వున్న నిరంకుశ పాలనను [illegible]

జిన్నా వైస్రాయి సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

జనాబ్ జిన్నా, వైస్రాయిని ఈరోజు సాయంత్రం కలుసుకొని సంప్రతించాడు. అంతకు ముందుగా భోపాలునవాబు జిన్నా ఇంటికివచ్చి చాలసేపు సంభాషించాడు.

వైస్రాయి దంపతులు సరిహద్దురాష్ట్రానికే కాక, పంజాబులోని మతకలహ బాధిత ప్రాంతాలకు వెళ్ళవస్తారట.

అస్సాంలో కాంగ్రెసు లీగు రాజీ. భగ్నమైంది

షిలాంగు, ఏప్రిల్, 26

అస్సాం ప్రభుత్వంతో లీగునాయకులు బెంగాల్ రైతులను భూములనుండి తొలగించే విషయమై ఒక రాజీకి వచ్చారు. కాని రాష్ట్ర ముస్లింలీగు కార్యాచరణసంఘం ఆ రాజీని త్రోసిపుచ్చింది.

"రాజీ దురదృష్టవశాత్తు భగ్నమైంది. ఇంతకన్నా నేనేమీ చెప్పలేను" అని అధ్యక్షుడు సాదుల్లా అన్నాడు.

సరిహద్దుసంప్రతింపులు

పెషావరు, ఏప్రిల్, 26

సరిహద్దురాష్ట్రంలో కాంగ్రెసు — లీగు సంప్రతింపులు ప్రారంభమయ్యాయి. లీగు నాయకులను ఇతర జైళ్ళనుండి పెషావరు జైలుకు తెచ్చారు. లీగు ఉద్యమాన్నిగూర్చి [illegible]

తలవంచి బ్రతికేకన్న నిలబడి చావడంమేలు

స్మట్సునుండి హక్కులు సాధించి తీరుతాం

బెజవాడలో దక్షిణాఫ్రికా భారతీయ నాయకులు దాదూ, నాయకరుగార్ల వుపన్యాసాలు

(మా విలేఖరి)

బెజవాడ, ఏప్రిల్ 26

నేటి ఉదయం మెయిలులో మద్రాస్‌నుండి దక్షిణాఫ్రికా భారతీయ నాయకులు డాక్టర్ దాదూ, నాయకర్‌గార్లు బెజవాడ వచ్చారు. వారికి స్టేషన్‌లో కాంగ్రెస్‌వాదులు, కమ్యూనిస్టులు, ఫార్వర్డ్‌బ్లాక్‌వారు స్వాగతమిచ్చారు. శ్రీయుతులు పేట బాపయ్యగారు వారిని పుష్పమాలాలంకృతులను చేశారు.

సాయంకాలం ఆరు గంటలకు గవర్నరుపేట అన్సారీపార్కులో సభజరిగింది. మాజీ బెజవాడ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సి రాజగోపాలాచారిగారు సభకు అధ్యక్షతవహించారు. సభకు మూడు వేలకుపైగా ప్రజలు వచ్చారు.

భారతీయ ప్రజ దక్షిణాఫ్రికా భారతీయ సత్యాగ్రహోద్యమంయెడ చూపిన సానుభూతిని, సహాయాన్నీ అభినందిస్తూ డాక్టర్ దాదూ ఇలా ఉపన్యసించారు:



"కాంగ్రెస్, లీగ్, కమ్యూనిస్టుపార్టీల యాజమాన్యాన జరుగుతున్న ఈసభలో మాట్లాడగలిగినందుకు సంతోషం.

"దక్షిణాఫ్రికాలోనినల్లవారిని అణచడానికై స్మట్సు ప్రభుత్వం చేసిన చట్టాన్ని ఈవిధంగానే అందరంకలిసి ఎదుర్కొని పోరాడుతున్నాం.

హిందువులం, మహమ్మదీయులం; క్రైస్తవులు, పార్శీలం; ఆంధ్రులు, తమిళులు; కార్మికులు, కర్షకులు, వ్యాపారస్తులు అంతా కలిసి ఐక్యంగా పోరాటం సాగించాం. కమ్యూనిస్టుపార్టీ, భారతీయకాంగ్రెస్, ట్రేడ్‌యూనియన్లు ఇతర ప్రజాసంస్థలు, ఈ ఉద్యమానికి నాయకత్వం వహించి నడుపుతున్నారు. ఈ పోరాటంలోమాకు ఆసియా, యూరోపు ప్రజల సానుభూతి, సహకారం ఉంది. మిత్రరాజ్య సమితిలో మా సమస్యమీద అఖండవిజయం సంపాదించాం.

"జనరల్ స్మట్సు పాతకాలపు పద్ధతిలోనే తన యిష్టం చలాయించవచ్చునను కొన్నాడు. కాని, మిత్రరాజ్యసమితిలో అతని ఆటలు సాగలేదు. అతని అంచనాలు చెడిపోయినాయి. బ్రిటిష్ సోషలిస్టుకుండార్లకు బదులు మిత్రరాజ్యసమితిలో భారత ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రంగు, జాతి, భేదాలను పునాదిచేసుకొని ప్రపంచాన్ని మోసగించ ప్రయత్నించిన నాజీ జర్మనీని ఓడించి ప్రపంచ ప్రజలను బానిసత్వంనుండి రక్షించిన సోవియటు అభ్యుదయ ప్రజాపీకం సతిన నిలచిపోరాడింది. స్మట్సు ఎత్తులు నిష్ఫలం ఆయినాయి. మిత్రరాజ్యసమితి ఆయనమొగాన్నే ఆయన దర్శించేటట్లు చేసింది.

"ప్రజాతంత్ర శక్తులకు, సోవియట్ యూనియనుకు మధ్యగల మైత్రిని నెహ్రూ రాయబారులను ఏర్పరచడంద్వారా మరింత దృఢపరిచాయి, కాని నేడు కొందరు సోవియటు వ్యతిరేక ప్రచారం ప్రారంభించారు. దానివలన లాభం సామ్రాజ్యవాదులకే. నష్టం మన కొక్కరికేకాదు, ఆసియా స్వాతంత్ర్యపోరాటాలన్నటికీ నష్టమే.

"మా పోరాటం ఒకనాటితో ముగిసేది కాదనీ, ఎన్నో కష్టాలుపడి, త్యాగాలుచేసి మా హక్కులను రక్షించుకోవలసి వుంటుందని మే మెరుగుదుం. అయినా మేము పోరాటాన్నే సాగిస్తాం. స్పెయిన్‌లోని ఫాసిస్టు వ్యతిరేకపక్షానికిచెందిన ఒక వీరవాది చెప్పినట్లు ఒకరిముందు మోకాళ్ళ వాంచి, జీతమడిగి బ్రతికేకన్న మన కాళ్ళమీద నిలబడి ప్రాణం విడవడం మేలు. ఆ ఆదర్శాన్నే మేము అనుసరిస్తాం."

జాత్యహంకారం పోవాలి

తర్వాత డాక్టరు నాయకర్ మాట్లాడుతూ దక్షిణాఫ్రికాకు భారతీయులు ఎందుకు వెళ్ళవలసివచ్చిందో, వారక్కడ ఎటువంటి అవమానాలకు పాల్పడుతున్నారో వివరిస్తూ ఇల్లా చెప్పారు:

"భారతీయ విద్యార్థులకు కాలేజీలలో తావులేదు. వైద్యవిద్యార్థులు తెల్లవానిశవాన్ని కోయరాదంటే ఎంత రంగుద్వేషం వుందో చూడండి. తెల్లవారిలో నిత్యమూ రంగు విషం మారిపోతున్నారు. జనరల్ స్మట్సు మిత్రరాజ్య సమితిలో పొందిన అవమానాన్ని లెక్కచేయలేదు. భారతీయులలో కొందరిని కూడగట్టుకొని మిత్రరాజ్యసమితిలో నాటకం ఆడాలనీ, భారతీయులతో సంధిచేసుకొన్నాం గనక మీకేమీ సంబంధంలేదనాలనీ ఆయన అభిప్రాయం. బ్రిటిష్ రాజును దేశంలో తిప్పి తన ప్రభుత్వం మహిమంగా వున్నట్లు ప్రపంచానికిప్రకటించాలని ఆయనఎత్తు. కాని లాభం లేకపోయింది. ఆఫ్రికా ఆదివాసులు, మిశ్రజాతులు, ఆసియా ప్రజలు ఈ రంగు పిశాచిని ఎదుర్కొనడానికి నడుంకట్టారు. స్మట్సు ఆట సాగదు. మేము విజయం సాధిస్తాం. పోరాటంలో భారతజాతి ప్రతిష్ఠ మచ్చ తీసుకురాము.

(మిగతా 4 వ పేజీలో)

పార్టీ సభ్యులకు గమనిక

పి. క. బి. చర్య

[illegible] యన్. నారాయణ ప్రజాశక్తి గ్రంథా[illegible] ప్రైటరీయన్‌గా ఇప్పటివరకు పని [illegible] వారు. అల్లే వి. వట్టాభిరామ్ (వట్టాభి [illegible] ఉండేవారు) ప్రజాశక్తి [illegible] సైనిష్టుగను పనిచే[illegible]. వీరిద్దరు పార్టీకి దిక్కరించి [illegible] ప్రజాశక్తిలోకి దిగజారడం [illegible], రాష్ట్రకమిటీ వీరిని ఆ కార్యకం[illegible] పార్టీనుండి వచ్చిందు [illegible]. వీరిపైనున్న నేరాలను వీరిచ్చిన [illegible] రాష్ట్రకమిటీ త్వరలోనే [illegible] నిర్ణయాలను ప్రకటిస్తుంది. ఆంధ్ర [illegible] సభ్యులంతా ఈ విషయం గమనించ [illegible].

ఇట్లు,
— రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ

[illegible] తమపెత్తనం స్థిరస్థాయిగా వుంటుం[illegible] దనే బ్రిటిష్‌వాళ్ళలా చేశారు.

అందువల్లనే 35 యేండ్ల ఆంధ్రుల ఆందోళన యింతవరకూ ఫలించలేదు. 1938 లో కాంగ్రెసు మంత్రివర్గం చేసిన తీర్మానం అమలుజరుగకపోవడానికి కారణం బ్రిటిషువాళ్ళే. ఇపుడు ప్యాసయిన తీర్మానం అమలుజరుగకుండా అడ్డువేసేది బ్రిటిషువాళ్ళే అవుతారు. ఇందులో ఏమీ సందేహంలేదు.

ఉదాహరణకు రాజ్యాంగ నిర్మాణసభను ముస్లింలీగు గుర్తించడంలేదు. బ్రిటిషు వాళ్ళతో దాజీచేరాలు దేశంలో హిందూ ముస్లిం కలహాలను రెచ్చగొట్టాయి. కాంగ్రెస్ లీగుల మధ్య అగాధం, మరింత పెరిగింది. కాంగ్రెసు-లీగులు కలసి ఒక రాజ్యాంగాన్ని ఏర్పరచడానికి అంగీకరించకపోతే తామే అంతిమనిర్ణయం చేస్తామని బ్రిటిషు ప్రధాని స్పష్టంగా ప్రకటించాడు.

బ్రిటిషు నిర్ణయమంటే మూస్లాండు ప్లాను మన నెత్తిన రుద్దుతారు. దేశవిభజన తప్పదు. సంస్థానాలతో ప్రత్యేక సంధులు చేసికొని బ్రిటిషువాళ్లు మిలిటరీ కేంద్రాలు నిర్మించుకొంటారు. అటువంటి భారతదేశమంతటి పైనా పెత్తనం సాగించుతారు.

భారతదేశానికి మూస్లాండు ప్లాను ఎలాంటిదో, భాషాప్రయుక్తరాష్ట్రాలకు బి.ఎన్. రావు స్కీముఅలాంటిది. దీనివల్ల భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడవు, ఆంధ్రుల ప్రత్యేకరాష్ట్రం ఏర్పడదు. మద్రాసురాజధాని మూడు ముక్కలు చేసి అన్నిటిపైన ఒకే గవర్నరు అధికారంచెలాయించుతాడు. ఆంధ్ర, తమిళ, కన్నడ ద్వేషాలను మరింత రెచ్చగొట్టడానికి అవకాశం ఏర్పడుతుంది.

ఇలాంటి ప్రమాదకరమైన బి. యన్. రావు స్కీమును అసెంబ్లీసభ్యులు ఎవరూ స్పష్టంగా ఖండించలేదు. ప్రకాశం వంటివారు బయట ఉపన్యాసాలలో ఖండిస్తారు. అసెంబ్లీ చర్చలో భాషాప్రయుక్త రాష్ట్రాలు అడిగినంత మాత్రాన వచ్చేటట్లుగా భావించేవారేగాని బ్రిటిషు ప్రభుత్వంతో పోరాడవలసి వస్తుందనే వాస్తవ దృష్టి లేకపోయింది. [illegible]

[illegible]

ప్రజాశక్తి

1947 ఏప్రియల్ 28 : సోమవారం

భాషాప్రయుక్త రాష్ట్రాలు
మద్రాసు అంసెంబ్లీ తీర్మానం

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీలో డాక్టరు [illegible] గారు "భారత రాజ్యాంగ నిర్మా[illegible] భాషాప్రయుక్త రాష్ట్రాల పునర్నిర్మాణం [illegible] కోరుతూ తీర్మానాన్ని ప్రవేశ[illegible]. "మాతృరాజ్యాంగంలో తమిళ, [illegible], కర్నాట, ఆంధ్ర ప్రత్యేకరాష్ట్రముల [illegible] పాటుకోవాలని, అందుకు [illegible]

[illegible]

గాజుల్లంకలోని దుండగాల గాథ
మరణించినవారి కుటుంబాల స్థితిగతులు

దివి తాలూకా రైతుకాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

కా. ఏప్రిల్ 21

దివితాలూకా రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు పేకేటి రంగారెడ్డిగారిలా ప్రకటిస్తున్నారు:

10-4-47 తేదీ రాత్రి పోలీసులు, రైతులు తెచ్చుకొనుచున్న రెల్లుకున్ను అడ్డువచ్చిన భూమితున్ను, యెవ్వేటువారికిన్ని యెట్టి సంబంధమూ లేదు. సదరు భూములు గుంటూరు ఆయకట్టులో చేరినవిన్నీ. అనాది నుండి గాజుల్లంక రైతుల స్వంత శేరీలున్ను అయియున్నవి. అట్టి భూములలో రెల్లు, కొల్పులకు వారంలోజుల క్రితం రైతులు కోనుకొనునప్పుడుగాని, రెల్లు ఎండినతరువాత బోగుచేసి మేటలు వేసుకొనునప్పుడుగాని, జమీందారీ ఏజంట్లుగాని పోలీసులుగాని యెట్టి అభ్యంతరములు పెట్టియుండలేదు.

కొలరతలు భూములతగాదా కార్యక్రమము వహించి, యెవ్విధముచేతనైనను రైతులను కష్టనష్టాలకు పాలుచేసి, రైతు హక్కులను తగ్గవరచి తమ పగను సాధించుకొనవలయుననే దురుద్దేశంతో, జమీందారీవర్గము పోలీసులను తప్పుదారిగించి, సదరుగుంటూరు జిల్లా ఆయకట్టు శేరీ భూములలో కోసి బోగుచేసుకొనియున్న తమ రెల్లును రైతులు బండ్లమీద తెచ్చుకొనుచుండగా, పోలీసులను [illegible]

[illegible]

నుండివారు తేలు పెట్లు సదరు పనకా సుబ్బారావుగారి వృద్ధతండ్రి, పుత్రశోకముతో వాపోవుచున్న వెంకటస్వామిగారిని అరెస్టు చేసి, పోలీసులు నానాయిబ్బందులు పెట్టినారు. వారి బందితూడా తోలుకుపోయి నేటివరకూ స్వాధీనము చేయలేదని చెప్పినారు.

తక్కిన, చనిపోయిన ఇద్దరు మర్తి సుబ్బారావు, తాడిశెట్టి వెంకటేశ్వర్లుగార్ల కుటుంబాలు కూడా కడుబీదవారై రెక్కల ఆధారము మీదనే జీవించువారైయున్నారు అని విచారించగా తెలిసినది.

పై విషయములను ప్రభుత్వమువారు విచారించి కాల్పులు కాల్చిన దుండగీండ్రకు తగు శిక్ష విధించి, కాల్పించిన జమీందారు వల్ల మరణించిన కుటుంబీకులకు కుటుంబ పోషణకు నష్టపరిహారమును ఇప్పించవలయును.

గుడ్లవల్లేరు ఫిర్కా కాంగ్రెసు ఖండన

గుడ్లవల్లేరు, ఏప్రిల్ 23

గుడ్లవల్లేరు ఫిర్కా కాంగ్రెసు అవరల్ బాడీ సమావేశము బొబ్బా ఆదినారాయణమూర్తిగారి అధ్యక్షతను 20-4-47 న సమావేశమై ఈ క్రింది తీర్మానములు చేసింది.

(1) గాజుల్లంకలో అమాయకులైన రైతులపై కాల్పులు జరిపించిన చల్లపల్లి జమీందారు చర్యలను, పోలీసుచర్యలను యీ సంఘం ఖండించుచున్నది. కాంగ్రెసు మంత్రుల పరిపాలనలోకూడ ప్రజా ప్రాణలపై విచ్చలవిడిగా ప్రచారంచేసే పోలీసు ఉద్యోగులపై వెంటనే కఠినచర్యలు తీసుకొనవలయునని ప్రాణాలు కోల్పోయిన దెబ్బలుతగిలిన కుటుంబాలకు తగిన నష్టపరిహారం యివ్వవలయుననియు, యీ సంఘం ప్రభుత్వమును కోరుచున్నది. యిటువంటి చర్యలకు కారణమైన జమీందారీ, ఈనాందారీ అగ్రహారం దారులను వెంటనే నష్టపరిహారమివ్వకుండా రద్దుచేయవలయునని, 5 యకరములలోపు రైతుకుయేపన్ను యూఉండకూడదని రు 2500 పైబడ్డ నికరాదాయంగల వారికి గ్రేడెడ్ స్కేలుపై పన్నులు విధించవలెనని యీ సంఘం మద్రాసు ప్రభుత్వాన్ని కోరుచున్నది.

గాజుల్లంక విచారణ కమిటీ
డిప్యూటీ కలెక్టరు నియామకం రద్దుచేయాలి

కృష్ణాజిల్లా రైతుసంఘ ప్రకటన

బెజవాడ, ఏప్రిల్ 27

కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యదర్శి రామినేని విస్సయ్యగారు ఈ విధంగా ప్రకటిస్తున్నారు.

గాజుల్లంక కాల్పులగూర్చి అనధికార విచారణసంఘాన్ని నియమించాలని రైతు సంఘాలు రైతాంగంచేసిన ఆందోళన ఫలితంగా అనధికార విచారణసంఘాన్ని నియమించటం సంతోషదాయకం. కాని ఈ సంఘానికి కార్యదర్శిగా జమీందారు పక్షపాతి, రైతాంగ వ్యతిరేకియైన అందరు డిప్యూటీ కలక్టరును నియమించినట్లు ఆంధ్ర పత్రికలో ప్రకటింపబడినది. ఇది చాలా ప్రమాదకరం. ఇతడు ఏ విధంగా తగాయిదా భూములన్నిటినీ అన్యాయంగా జమీందారు స్వాధీనంచేసి [illegible]

[illegible]

జమీందారు కనుకూలంగా ఉండేవారిని శిక్షించాలి

లంకల యాక్షన్ కమిటీ సభ్యుల హెచ్చరిక

కొల్లూరు, ఏప్రిల్ 2

నిన్న యిక్కడ గాజుల్లంక పోలీసుల కాల్పులను నిరసించుతూ ఊరేగింపు, బహిరంగసభ జరిగింది. ఊరేగింపులో 150 మంది పాల్గొన్నారు. సభకు 500 మంది వచ్చారు. [illegible]

[illegible]

ప్రజాశక్తి చందా

సంవత్సరం చందా	రు. 24-0-0
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]

జమీందారీ దురాక్రమణలు
దుండగాలు వెంటనే నిరోధించాలి

వాగ్దానాలతో జమీందారీలు రద్దుకావు

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం ప్రకటన

బెజవాడ, ఏప్రిల్ 28

జమీందారీలరద్దు, భూమిశిస్తు విధానాలను గూర్చి రివిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు గారి ప్రకటనపై ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము వారీ క్రిందివ ప్రకటన చేస్తున్నారు:

మద్రాస్ రివిన్యూమంత్రి వెంకట్రావు గారు నేటి భూస్వామ్యవిధానములను, భూమిశిస్తు విధానాన్ని సంస్కరించడానికి సమగ్ర [illegible] త్వరలో తీసుకురావలసిన అవసరమున్నదని చెప్పారు. మన వ్యవసాయ [illegible], ఆహార సంక్షోభానికిగల కారణ[illegible] ఏ మాత్రం పరిశీలించినవారికైనా [illegible] భూ సంబంధాలను పూర్తిగా మార్పు [illegible] అవసరం మనకోదకమవుతుంది. [illegible] ప్రభుత్వం మనదేశంలో ప్రవేశ పెట్టిన జమీందారీ, మొఖాసాదారీ, ధనిక భూస్వామ్య విధానముల ఫలితంగాను [illegible] ఫలితంగాను రైతు [illegible] చితికిపోతున్నారు. వ్యవసాయ [illegible] పాపంపెరిగినట్లు పెరిగిపోతున్నాయి. మనరాష్ట్రంలో వ్యవసాయ [illegible] 1935 లో 267 కోట్ల రూపాయ [illegible]

ఈలోగా ఎన్నేట్ల పరిపాలన ప్రభుత్వం వ వస్తుకుంటుందట. దీనికి కావలసిన ఏర్పాట్లు త్వరలో చేస్తారట. జమీందార్లకు చెల్లిగవ్వ కూడ పరిహార మివ్వనవసరంలేదని రైతాంగం ఎలుగెత్తి చాటుతూ వుండే పరిహార మివ్వడానికి ప్రభుత్వం తలపెట్టుట మిక్కిలి వింతగా వుంది.

ఈనాడు రాష్ట్రమంతటా జమీందారీ రాంబందులు రైతులపైబడి అనేక దౌర్జన్యాలు చేస్తున్నాయి. అడవులు నరికివేస్తున్నారు వ్యంతకమతాలనబడే భూములమంది అనేక సంవత్సరాలుగా సాగుచేస్తున్న రైతులను వెళ్లగొట్టుతున్నారు. బంజర్లు అమ్మివేస్తున్నారు. సాముదాయక భూములను, రైతుల భూములను దౌర్జన్యంగా ఆక్రమించి ఆయకట్టకి సొమ్ము చేసుకోవాలని చల్లపల్లి, కల్వలపల్లి, యలమర్రు, పుయ్యూరు, పిఠాపురం, మందసా వగైరా జమీందార్లు తమ రౌడీమూకలతో, పోలీసుల మద్దతుతో రైతులపైబడి అనేక అఘాయిత్యాలు చేస్తున్నారు. జమీందారీలను రద్దుచేస్తామని పెద్ద పెద్ద [illegible]

[illegible]

జాండ్రపేట చేనేత సొసైటీ అక్రమాలు

జాండ్రపేట, ఏప్రిల్ 11

జాండ్రపేటలో సుమారు 5 వేల చేనేత పారిశ్రామికులున్నారు; 1100మగ్గాలున్నాయి. సొసైటీలో 80 మగ్గాలు మాత్రం పనిచేస్తున్నాయి. సొసైటీలో రెండురకాల నూలు పంపకం జరుగుతుంది. 1. నూలు నేసను కార్డులు సొసైటీకియిచ్చినవేవారు 2. కార్డులు లేకుండా నేసేవాళ్ళు. కార్డున్నవారికే నూలు యిమ్మని ఆర్డరు వున్నప్పటికీ ఆ ఆర్డరుతో నిమిత్తం లేకుండా సొసైటీ పెత్తందారు మగ్గముంచే దానినూలు యిస్తామనిప్రచారం చేసి మగ్గాలు పెట్టించి నూలు యిస్తున్నారు. గుంటూరుజిల్లా టి. సి. ఒ. గారు సొసైటీలో నేసేవాళ్ళ పేరుతోనున్న కార్డులు రద్దుచేశారు.

సొసైటీలో నేస్తేరూ.3-0 కూలి గిరుతుంది. మాస్టరు వీవరుదగ్గర నేస్తే 5-0-0 లు గిరుతుంది. అందువల్ల సొసైటీలో యెక్కువ మంది చేరకామంటున్నారు. 44 మందిపిటిషన్ పెట్టినప్పటికి పెత్తందార్లు చేర్చుకోలేదు.

సొసైటీ అధ్యక్షుడు, కార్యదర్శి, డైరక్టర్లు మాస్టరు వీవర్లు, వ్యాపారస్తులు పారిశ్రామికుల శ్రేయస్సు గాక, తమలాభమేముఖ్యంగా చూసుకుని సొసైటీ నడుపుతున్నారు.

చేనేత సంఘం మొదటినుండి నూలు పంపకం సమానంగా జరగాలని, సమానంగా కూలి గిట్టుబాటు కావాలని ప్రచారంచేస్తోంది. సొసైటీ పెత్తందార్లు శాశ్వతముగా సొసైటీని తమచేతిలో ఉంచుకొనుటకు మెజారిటీ వుండిగదా అని పదిమందిని సొసైటీనుండి తీసివేయుటానికిజనరల్‌బాడీ మీటింగువేశారు. ఆ మీటింగుకు 38 సెక్షన్ యెంక్వయిరీ ఆర్డరుతో సీనియర్ ఇన్స్పెక్టర్‌గారు వచ్చి మీటింగు అక్రమమనీ, యీ మీటింగు చెల్లనేరదనీ చెప్పారు. యదార్థాలన్నీ తెలిసికొని 80 మందిని వెంటనే కార్డు అడుగవలెననీ, కార్డు యిచ్చిన ప్రతివారినీ చేర్చుకోవలెనని చెప్పినాడు. కాని దీనిని డైరెక్టర్లు అచరణలో పెట్టలేదు. మరల ది10-4-1947 న వచ్చి సెక్రటరీని రాజీనామా యిమ్మనిన్ని; ది29 తేదీ లోపల 80 మందికి కార్డులు సొసైటీకి యివ్వాలనిన్నీ, అట్లా యివ్వని యెడల వాళ్ళ సభ్యత్వము రద్దుచేయవలని యుంటుందని చెప్పినారు.

మాలు వస్తయిలోను, మజూరి గిట్టుబాటులోను సొసైటీకి మాస్టరువీవరుకు పైలేడా యున్నది. ఒక క్రమమైన ధరలలో ప్రజలకు బట్ట అందించవచ్చు. కాని ప్రస్తుత సొసైటీ నాయకత్వము సొసైటీనే వాళ్ళ స్వార్థమునకు ఉపయోగించుకుంటున్నారు. పై పరిస్థితుల వలన సొసైటీ అందరికీ వుపయోగపడకుండా పోతుంది. గాన పై స్వార్థపరుల పెత్తనం నుండి సొసైటీని తప్పించవలసియుందని గ్రామ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి కె. ఏ. శర్మగారు వ్రాస్తున్నారు:

పార్టీ కక్షలతో రైస్‌మిల్లు మూసివేత

కామి, ఏప్రిల్ 21

విశాఖజిల్లా కామిగ్రామంలో ఇంతవరకూ ఉప్పుల్లు, గుర్రాలుకూడా తిననియింపోర్టు ధాన్యం ప్రజలు తినలేక నానాఅవస్థపడేవారు. ప్రస్తుతం బ్రాక్యూరుకాబడిన ధాన్యం యిచ్చుటవలన ప్రజలు చాలా సంతోషిస్తూయుండగా, యింతలో ఒకమిల్లు మూసివేయబడింది.

మిల్లుయజమాని పడాల జనవలింగంగారు పంచాయితీబోర్డుకొరకు దబ్బుకట్టినా బోర్డులై వెప్పు యీయలేదని చెప్పుతున్నారు.

పంచాయితీకోర్డు ఎలక్షనులలో మిల్లుయజమాని తన వోటును బోర్డు ప్రసిడెంటు కొత్తరి వెంకట్రావు చెప్పినవారికీయక మరొకరికి యిచ్చినందువ యీ విధంగా మిల్లు ఆపుచేయించాడని గ్రామంలో పుకారుగావుంది.

దివి తాలూకా మహిళాసభ

దివితాలూకా ద్వితీయమహాసభ నాగాయలంకలో ఏప్రిల్ 29 న రాష్ట్ర మహిళాసంఘాధ్యక్షురాలు డాక్టరు అచ్చమాంబగారి అధ్యక్షతను జరుగుతుంది. నాగళ్ళ రాజేశ్వరమ్మగారు మహాసభను ప్రారంభిస్తారు. రాత్రి ఉమామహేశ్వరరావు దళంవారు బుర్రకథ చెపారు.

పోలీసు కస్టడీలో వున్నవారిపై జమీందారీ తొత్తుల అఘాయిత్యాలు

చేతులు విరిచికట్టి, చెప్పులతో కొడుతున్నారు

మోపిదేవి, ఏప్రియల్ 25

24-4-47 తేదీ 12 గంటలకు పెదప్రోలుకు సంబంధించిన బండి శ్రీరాములు అనువారిని మోపిదేవిలో అరెస్టు చేసారు. నాదెళ్ళ జనార్థనయ్య 6 గురు రిజర్వుపోలీసులను వెంటబెట్టుకుని యీ అరెస్టు జరిపించి, చేతులు విరిచికట్టించాడు. విరిచికట్టిన తర్వాత పెదప్రోలుగ్రామం తీసుకునిపోతూ, దారిలోను, అరెస్టుచేసినచోటను కూడ జనార్థనయ్య శ్రీరాములుగారిని చెప్పుతోకొట్టి, దొమ్ములోతన్నాడు. తన అనుచరులచేతకూడ కొట్టించాడు. పెదప్రోలు తీసుకుని వెళ్ళినతర్వాత శ్రీరాములుగారికి కాపీ తీసుకుని వెళ్ళిన శ్రీపతిరామారావుగారిని (యిదివరలో అరెస్టుచేసి జామీన్ పైవదలారు) కూడ అరెస్టుచేసి తీసుకుని వెళ్ళారు. యర్రంశెట్టి శ్రీరైలంగారికోసముంటూ శ్రీశైలంగారియిల్లు మోపిదేవిలో సోదా చేసారు. యిదివరలో ఒక సారి వారియిల్లు సోదాచేసారు. రెండుసార్లూ ఎవరూ దొరకలేదు యీ సోదాలలో జనార్థనయ్య దగ్గరుండి యిళ్ళలో [illegible] సోదాలు చేయిస్తున్నారు.

రివిన్యూ ఇన్స్పెక్టరు దౌర్జన్యం

బందరు, ఏప్రిల్ 25

బందరుతాలూకా రైతుసంఘ [illegible] గుండాయిజ్ఞం [illegible] వ్రాస్తున్నారు.

బందరుతాలూకా మల్లేశ్వరం [illegible] రివిన్యూ యిన్స్పెక్టరుగారు [illegible] కొమాళ్ళపూడి గ్రామములో వట్టెం [illegible] సుబ్బారావు అనే రైతుయింటికి [illegible] శిస్తీ కట్టలేదని [illegible] బిందె బయటవేయించాడు. [illegible] సుబ్బారావు తనతమ్ముడు [illegible] స్థితిలో వుండుటవలన [illegible] టలో వున్నాడు. [illegible] చేశాడు. యిది చూస్తున్న [illegible] వద్దవున్న 8-0-0 లు యిచ్చి బిందె [illegible] దాడు. ఈ రైతు మొదటికిస్త్రీలో [illegible] కట్టుటవలన ఆఖరుకిస్తీకూడ [illegible] తున్నాడు. మునసబు, కరణాలుకూడ [illegible] కాకీయని యెప్పుడూ రెక్కగట్టి [illegible] లేదు. యిట్టి స్థితిలో [illegible] దాలు ఎవరూ లేకుండా [illegible] లేని సమయంలో యిట్టిదౌర్జన్యం [illegible] గాక, యిచ్చిన 8-0-0కు రశీదు [illegible] బంటుమిల్లి పోలీసుస్టేషనుకు [illegible] పోయారు. యిట్టి రివిన్యూ యిన్స్పెక్టరుపై ప్రభుత్వం వెంటనే చర్య తీసికోవలసిందిగా కోరుతున్నాము.

జయపురం, కోడూరు గ్రామాలపై నడిరాత్రి దాడులు

కోడూరు, ఏప్రిల్ 22

21 వ తేదీన కోడూరునుండి క్యాంపు ఎత్తివేసి వెళ్ళిపోయి. రాత్రి 12 గంటలకు డి. సై. యస్. పి. నాయకత్వాన 60 మంది రిజర్వుతో 2 లారీలపై జయపురం గ్రామంలో ప్రవేశించి కొమ్మారెడ్డి వెంకటసుబ్బయ్య యింటికిచుట్టూవున్న నాల్గుబజార్లకూ కాపాలా వేసి. మధ్యవున్న 10,12, యిండ్లున్ను, యార్లగడ్డ సీతారామయ్య. మైనేని రాఘవయ్య గార్ల యిండ్లు న్ను సోదా చేశారు. కొంతమందిని నిద్రలేపి కొమ్మారెడ్డి, వెంకటసుబ్బయ్య, కోనేరు రాజగోపాలరావులు ఎక్కడవున్నదీ చెప్పమని అడిగినారు. వారు తమకు తెలియదని చెప్పారు.

సోదాచేసిన యిండ్లలో అర్ధరాత్రివేళ 20,30 మందివరకూ ప్రవేశించి నానా గల్లంతుగా యిండ్లు వెతికినారు. ఈ విధమైన ఆకస్మిక దాడులవల్ల గ్రామస్తులకు నిద్రాభంగం కలిగింది. ప్రజలు యీ పోలీసులను దాడులను అసహ్యించు కుంటున్నారు.

అచ్చటనుండి బయలుదేరి కోడూరు గ్రామంలో రాజగోపాలరావు మేడతోసహా తూర్పువైపున 10,12 యిండ్లవరకూ సోదాలు చేశారు. కొద్వకొల్లు మునలయ్య ఇంటివద్ద ఆయన పొలంవెళ్ళిన తరువాత ఆయన రాత్రి నిద్రించిన మంచంచూసి యీ మంచంమండి లేచి రాజగోపాలరావు ఎక్కడకు వెళ్ళినదీ చెప్పమని దబాయించారు. ఆమె నిర్భయంగా తనకు తెలియదనిచెప్పితే తిరిగి వెళ్ళిపోయినారు.

లంచాలకోసం ప్రజలపై వత్తిడి

వీరి అవరా చూచుకొని విశ్వనాధపల్లి మునసబు ఒకరిద్దరు కానిస్టేబుల్సును వెంటబెట్టుకొని జయపురంవచ్చి జబర్దస్తీగా లంచాలు వసూలుచేసుకొని వెళ్ళారు.

కోడూరు గ్రామ మునసబు కరణాలు జంటగా బయలుదేరి, మామూళ్ళు యివ్వమనీ యివ్వకుంటే అరెస్టు చేయిస్తామనీ బెదరించుతూ వసూలుచేస్తున్నారు. కొంతమంది అమాయకులవద్ద గత సంవత్సరం శిస్తు కట్టించుకొన్న తేదీవేసి రశీదులు యిచ్చి మోసాలుచేయ ప్రారంభించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో పతనమైన గ్రామోద్యోగులు ప్రజలపై సాగించుతున్న నిర్బంధ వసూళ్ళను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. యిప్పటికైనా ప్రభుత్వం యీ కుట్రకు కారకులైనవారిని శిక్షించాలని కోరుతున్నాము.

రాజమండ్రిలో అగ్నిప్రమాదాలు

కార్మికులకు అపారనష్టం

రాజమండ్రి, ఏప్రిల్ 25

నిన్న మిట్టమధ్యాహ్నం 3 గంటలకు ప్రాదిపేటలోని ఆదిఆంధ్ర, హరిజన, రెల్లి, నాలె, కాపు వగైరా వివిధకులాలకు చెందిన సుమారు 1000 కుటుంబాలకు సంబంధించిన యావత్తుఆస్తి ధ్వంసమైపోయింది. ఆ బాధితులంతా మునిసిపల్ కార్మికులు, టానరీవర్కర్లు, దుక్కెసలవాడారు, హఠాత్తుగా కొంపలు కాలిపోయి అధోగతిలోవున్న యీ పేద కార్మికులకు పట్టణ యువజనసంఘం, పట్టణ కమ్యూనిస్టుపార్టీ, జీవకారుణ్య సంఘం వగైరా అన్నం, బియ్యం మొదలైన సామగ్రి వసూలుచేసి భోజనాలు పెట్టి అవసరంగా సహాయపడ్డారు.

చరస్థిరాస్తుల రూపేణా 4 లక్షల రూపాయలనష్టం అంచనా వేయబడింది. ఈప్రమాదంలో 4గురికి దెబ్బలు తగిలి ఒకరు మరణించారు.

అగ్ని ప్రమాదాలు జరుగుచున్నాయి. ఆల్కాట్ తోటలో, జాంపేట, తుమ్మలావల్లో ఈరోజున ప్రమాదం జరిగింది.

ఈ దురవస్థకు గురియైనవారిలో హెచ్చుభాగం మునిసిపల్ కార్మికులు, టానరీ కార్మికులు వగయిరా కనుక, రాష్ట్రంలోని మునిసిపల్ కార్మికుల సంఘాలు, టానరీ కార్మికసంఘాలు, ఇతర కార్మిక సంఘాలు వెంటనే సహాయపడాలని విజ్ఞప్తిచేస్తూ పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ప్రకటిస్తోంది.

(2 వ పేజీ తరువాయి)

(3) ప్రభుత్వము ప్రత్యేకముగా కమిటీనివేసి ప్రజాశాంతికి భంగము కలుగచేస్తున్న జమీందారుమ వారి అనుచరులను అరెస్టుచేయాలని కోరుతున్నాము.

(4) రైతుల న్యాయమైన హక్కులు కాపాడుటామని ప్రభుత్వము హామీనివ్వాలని కోరుతున్నాము.

(5) కాల్పులకు కారకులైనవారిని వెంటనే కఠినంగా శిక్షించాలని కోరుతున్నాము.

(6) చల్లపల్లి యెస్టేటులో జరుగు ప్రజాపోరాటాలను అన్ని ప్రజాసంఘాలు బలపర్చవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.

స్మట్సు ఫాసిస్టు విధానం

ఆశియాదేశాల స్వాతంత్ర్యానికి ప్రమాదకరం

దాదూ, నాయకర్ల ప్రకటన

బెజవాడ, ఏప్రియల్ 27

దక్షిణాఫ్రికా భారతీయ నాయకులయిన డాక్టరు దాదూ, డాక్టరు నాయకరు, నిన్న బెజవాడవచ్చారు. దక్షిణాఫ్రికాలో అనాగరికులైన ఆఫ్రికా జాతులంతా, నాగరికులైన యూరోపియన్లకూ సరిసమానత్వం అసంభవమంటూ అందులో, దక్షిణాఫ్రికా ప్రైమ్ మినిష్టరు జనరల్ స్మట్సు ఇటీవలంచేసిన ప్రకటనకు వీరిద్దరూ ఈ దిగువ జవాబు ప్రకటించారు:

"గత సెప్టెంబరులో జరిగిన మిత్రరాజ్య మహాసభ నేస్తున్న పాతాలను స్మట్సు గుర్తించాడనుకున్నాం. కాని, అలా జరుగలేదు.

"మిత్రరాజ్య సమితిని ధిక్కరించాలనే ఉద్దేశం తన ప్రభుత్వానికిలేనేలేదని స్మట్సు అన్నారు. కాని, ఆ వెంటనే దక్షిణాఫ్రికా విషయంలో మిత్రరాజ్యసమితి చేసిన నిర్ణయాలు అన్యాయమైనవనీ, పక్షపాతంతో కూడినవనీ అందించారు. 'మాలపల్లిచట్టా'న్ని రద్దుచేసే ఉద్దేశం తమకులేదన్నారు. అలా అనడం మిత్రరాజ్యసమితిని ధిక్కరించటమే.

"ఈ విషయమై రాబోయే మహాసభ తగిన నిర్ణయం తీసుకుంటుందని మేము నమ్ముతున్నాము.

పోరాటదీక్ష సన్నగిలలేదు

"దక్షిణాఫ్రికాలో పక్షపాతాన్ని విసర్జిస్తూ భారతప్రభుత్వం తీసుకున్న చర్యను దక్షిణాఫ్రికా భారతీయుల్లో ఎక్కువమంది వ్యతిరేకిస్తున్నారని స్మట్సు, చెప్పి అబద్ధాలు పలికాడు. దక్షిణాఫ్రికాభారతీయులందరూ ఇంకా తీవ్రచర్యలనుకూడ హర్షిస్తారని మేం గట్టిగా చెబుతున్నాం. సత్యాగ్రహ పోరాటంలోకి వాలంటీర్లుగా నానాటికీ ఎక్కువమంది చేరటమే ఇందుకు నిదర్శనం.

"దక్షిణాఫ్రికా భారతీయులకు రాజకీయ హక్కులు ఇస్తే అక్కడి యూరపియన్ల మీదనే కాక, ప్రజలందరిమీదా పెత్తనం సంపాదిస్తారని స్మట్సు బెదిరింపులు సాగించారు. దక్షిణాఫ్రికా భారతీయులు, మొత్తం జనాభాలో మూడింట 2½ వంతులు; యూరోపియన్లతో పోల్చితే మూడింట 12½ వంతులు మాత్రమే. అలాంటప్పుడు భారతీయులు పెత్తనం ఎలా సాగించగలరు?

"నాటలవాళ్లో భారతీయులకు ప్రాతినిధ్యం ఇస్తున్నామంటూ ఒక కొత్తచట్టం చేశారు. యూరోపియన్లద్వారా భారతీయులకు ప్రాతినిధ్యం ఇప్పించే ఈచట్టం అవమానకరమని భారతీయులు దీనిని ఏకగ్రీవంగా ఖండించారు.

చక్రవర్తిరాక అంతరార్థం

"చక్రవర్తి రాకను దక్షిణాఫ్రికా భారతీయులు బహిష్కరించడానికి తేవిలోని కారణాలను వృష్టించారు స్మట్సు. దక్షిణాఫ్రికాలో విశాలమైన అసంతృప్తి ఏదీ లేదన్నట్లు నాటకమాడడానికే స్మట్సు, చక్రవర్తి పంచారాన్ని ఏర్పాటు చేశాడు.

"దక్షిణాఫ్రికాలో పరిపాలన సక్రమంగా లేదని మిత్రరాజ్యసమితి నిర్ణయం సరికాదని ఈసందారపరిశాలు రుజువుచేస్తున్నాయంటూ స్మట్సు చేసిన ప్రకటనే ఇందుకు నిదర్శనం. దీనిని గుర్తించే ఆ పంచారాన్ని భారతీయులు బహిష్కరించారు.

యూరోపియనేతరులను పీడించే యత్నం

"ఆఫ్రికాలో యూరోపియనేతరుల మధ్య ఐక్యత తెల్లవారికి సింహస్వప్నంలాగుంది. అందువల్లనే యూరోపియన్లకు, ఆఫ్రికాజాతివారికి ప్రత్యేక నాగరికత సమానప్రాతిపదికగా ఉండదని స్మట్సు ప్రకటించాడు. ఈవిధమైన నీయమి సూటంతో ఆఫ్రికాజాతివారికి, భారతీయులకు చీలికలు కలిగించగలమని అతని ఆశ. "ఈ రోజుల్లో ఇలాంటి మాటలతో ఎవ్వరూ మోసపోరు." ఐక్య జీవితంలోని అరుదైన పరిస్థితులూ, దుస్సహ అవమానాలకు గురిచేసే శాసనాలే తెల్లవారికీ తదితరులందరికీగల వ్యత్యాసాన్ని స్పష్టపరుస్తున్నా యని దాదూ, నాయకర్లు వివరించారు.

హెచ్చరిక

"దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఫాసిస్టుపద్ధతులను అనుసరిస్తూంది. ఇది ఆశియాదేశాల స్వాతంత్ర్య పోరాటాలకు ప్రక్కలోబల్లెం అంతేకాదు. ప్రపంచశాంతికి భంగకరమని హెచ్చరిస్తున్నాం. ప్రాచ్యదేశాలు బలపడి ముందుకు వస్తున్నాయి. ఇది చాల ముఖ్య విషయం. తూర్పు ఆఫ్రికా అంతా దీనిని జాగ్రత్తగాకనిపెడుతూండాలి." అని మొన్న స్మట్సు అన్నారు. స్మట్సు ప్రభుత్వధోరణి ఈ మాటలు స్పష్టం చేస్తున్నాయి," అని వీరు అన్నారు.

యూరప్ ప్రజారాజ్యాల పరస్పర సహకారం

అమెరికా ఉక్రోషం

లండన్, ఏప్రిల్ 25

జకోస్లోవేకియా, యుగోస్లేవియా ప్రజాప్రభుత్వాలు ఒక వర్తక ఒడంబడిక కుదుర్చుకున్నాయి. ఇది నాలుగేళ్లు అమలులో వుంటుంది. యుగోస్లేవియాలో విద్యుచ్ఛక్తి సౌకర్యాలను పెంపొందించడానికి, పరిశ్రమలను అభివృద్ధిపరచడానికి జకోస్లోవేకియా పూర్తిగా తోడ్పడడానికి అంగీకరించింది. యుగోస్లేవియా జకోస్లోవేకియాకు ముడి పదార్థాలను సప్లయి చేస్తుంది.

పోలెండు, జకోస్లోవేకియాలమధ్య కూడా ఇలాంటి ఒడంబడికకు సంప్రతింపులు జరుగుతున్నాయి.

తూర్పు యూరప్‌లోని ప్రజారాజ్యాలు, పరస్పర అభివృద్ధికొరకు ఇలా ఒకరికొకరు సహకారం చేసుకోవడం అమెరికా సామ్రాజ్యవాద పెట్టుబడిదారులకు కన్ను కుట్టుతూంది. అమెరికా విధానానికి ఎదురెత్తుగా తూర్పు యూరప్‌దేశాలు ముఠా కడుతున్నాయని అమెరికా పత్రికలు కొన్ని వ్యాఖ్యానిస్తున్నాయి.

విద్రోహులను అప్పగించరట

యుగోస్లావియాకు బ్రిటనా అమెరికాల జవాబు

వాషింగ్టన్, ఏప్రిల్ 26

యుగోస్లావియాలో, ఆక్రమణకాలంలో దారుణ హత్యాకాండ సాగించినవారు చాల మంది ఇటలీలోని యుద్ధఖైదీ శిబిరాలలో ఉన్నారు. యుగోస్లావియా ద్రోహులుకూడా ఉన్నారు. యుద్ధనేరస్థులయిన వీరిని తనకు అప్పగించాలని యుగోస్లావియా ప్రభుత్వం బ్రిటన్, అమెరికాలను కోరింది. ఇటువంటి యుద్ధనేరస్థులను ఆయా దేశాలకు అప్పగించాలని అగ్రరాజ్య నిర్ణయాల్లో ఒకటి. కాని మాతన ప్రజారాజ్యంపై కత్తిగట్టిన విద్రోహవర్గాలను పాలుపోసి పెంచడమే పనిగా పెట్టుకున్న బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలు యుగోస్లావియా కోరికను నిరాకరించాయి.

పాలస్తీనాలో బ్రిటిష్ ఉద్యోగి హత్య

హైఫా, ఏప్రిల్ 26

హైఫాలో ఒక బ్రిటిష్ పోలీసు ఉద్యోగిని, యూదు దౌర్జన్యవాదులు ఈ వేళ తుపాకులతో కాల్చి చంపారు. హంతకుల కోసం వేటప్రారంభమయింది.

డౌగ్రూనర్ అనే యూదు దౌర్జన్యవాదిని శిక్షించి ఇటీవల ఉరితీసినదగ్గరనుండి ఇలాంటి దురాగతాలు పెచ్చుపెరుగుతున్నాయి. మొన్ననే ఒక రైలుబండిని పేల్చగొట్టారు.

సామ్రాజ్యవాదంలో పాతపద్ధతులు పనికిరావు

చర్చిల్‌కు లేబరు సామ్రాజ్యవాది అట్లీ ప్రకటన

లండన్, ఏప్రిల్, 25

బ్రిటిష్ ప్రభుత్వం ఇండియానుండి చేతులారవిడిచి పెట్టేస్తున్నట్లు, మంత్రివర్గరాయబారం నాటినుండి చర్చిల్ గోలచేయడం ప్రారంభించాడు. ఈమధ్య ఈ ధోరణిలోనే ఉపన్యాసం సాగించాడు. వదిలివేయవలసిన పాలస్తీనాను పట్టుకొని ప్రాకులాడుతూ, దక్కించుకోవలసిన ఇండియాను పోగొట్టుకుంటూంది లేబరు ప్రభుత్వం అని వ్యాఖ్యానించాడు.

స్కాట్లండు ట్రేడుయూనియన్ కౌన్సిల్ సమావేశంలో ఈవేళ ప్రధాని అట్లీ మాట్లాడుతూ చర్చిల్‌కు జవాబు చెప్పాడు:

"యాభైఏళ్ల క్రిందటి పరిస్థితులే ఈనాడు కూడా ఇండియాలో ఉన్నాయని చర్చిల్ అనుకుంటున్నాడు. సిగ్గులేకుండా ఇండియాను పోగొట్టుకుంటున్నా మన్నాడు. ఇండియా విషయంలో అతను, ఎన్నో సంవత్సరాలనుండి ఈ ధోరణిలోనేమాట్లాడుతున్నాడు.

"కొన్ని సంవత్సరాలనుండి ఆశియా ఖండంలో పొంగులు వారుతూన్న స్వాతంత్ర్యోద్యమాన్ని అతను గుర్తించడంలేదు.

"ఏప్రజాతంత్ర ఆశయాలకోసం మొన్నటి ఘోరసంగ్రామం సాగించామో, ఆ ఆశయాలను అతను విస్మరిస్తున్నాడు.

"తమ భవితవ్యాన్ని నిర్ణయించుకోగల హక్కు భారతీయులదే అని లోగడనేను కామన్సుసభలో ప్రకటించినప్పుడు, చర్చిల్ సభలోనేలేడు. ప్రతిపక్షులెవ్వరూ ఒక్క మాటయినా పలుకలేదు.

"చర్చిల్ పట్టుకొని ప్రాకులాడుతూన్న పాతరకపు సామ్రాజ్యవాదాన్నిబలపరిచేవారు బ్రిటన్‌లోగాని, డొమినియన్లలోను, అమెరికాలోగాని, ఎవ్వరూ ఉండరని నా నమ్మకం.

"నిజానికి చర్చిల్ తెలివితక్కువకొంటీ చేసిన పనులే బ్రిటిష్‌ప్రజలకు ఎన్నో ఇబ్బందులు కలిగిస్తున్నాయి" అని అట్లీ అన్నాడు.

గ్రీసులోను తన ప్రభుత్వం ప్రజాతంత్ర ఆశయాలనే అనుసరిస్తున్నట్లూ, ఇండియాకు విజంగా స్వాతంత్ర్యం దానం చేస్తున్నట్లే మాట్లాడాడు.

రంగా బెదరింపు

అసెంబ్లీలో రాజన్ సమాధానం

మద్రాస్, ఏప్రిల్ 25

ధాన్యసేకరణ విషయంలో ఆచార్య రంగాగారు తీసుకొన్న పాత్రను సమర్థిస్తూ ప్రకాశం పంతులుగారు మద్రాస్ అసెంబ్లీలో నిన్నను ఉపన్యసించారు. ఆయనకు సమాధానం యిస్తూ మంత్రి డాక్టరు రాజన్‌గారు ఈవిధంగా సమాధానం చెప్పారు:

"ఒకనాడు రాత్రి రంగా మా ఇంటికి వచ్చి ధాన్యంబస్తా ధర రు 15 లకు హెచ్చించాలి. లేకపోతే రైతులకు ధాన్యం అమ్మవద్దని చెబుతాను. నేను రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుణ్ణి. నేను చెప్పింది మీరు చేస్తారా లేదా?" అన్నారు. దానిమీద నేను కొంచెం వింతపడి, కేంద్ర ప్రభుత్వం అంగీకరించందే నేనేమీ చెయ్యలేనన్నాను. "అయితే ప్రభుత్వానికి ధాన్యం అమ్మవద్దనంటూ" అయన లేచిపోయాడు. పత్రికలలోని రంగాగారి ఉపన్యాసాలను ఉదహరించి నందుకు సన్ను రచ్చకీడ్చారు. అందుకోసం యిదంతా చెప్పవలసి వచ్చింది. పాత మంత్రివర్గాన్ని పడగొట్టడానికి ఎక్కడో ఏదో చేశారనే దానికి, ప్రస్తుత సమస్యకూ సంబంధంలేదు. సహకారసంఘాలు సరిగా పనిచేయనందున, ఆహార పరిస్థితి విషమిస్తున్నందున, అత్యవసర చర్యగా ధాన్యసేకరణ బాధ్యత యితరులకు అప్పగించాల్సి వచ్చింది అంతేగాని ఈ సంఘాలలో ప్రజలు పెట్టిన పెట్టుబడి నష్టంచేయడం నా ఉద్దేశంకాదు. ఈ సంఘాలను ఎత్తివేస్తామని నే నెప్పుడూ అనలేదు. ప్రస్తుత గడ్డుపరిస్థితులు గడవగానే ఆ సంఘాల విషయం ఆలోచిస్తామని రాజన్ గారు చెప్పారు.

ఐక్యకేరళం కావాలి

ఐక్యకేరళ మహాసభలో శ్రీ కేళప్పన్ ఉద్ఘాటన

త్రిచూర్, ఏప్రియల్ 26

నేటి వుదయం ప్రారంభమైన ఐక్యకేరళ మహాసభలో అధ్యక్షతవహిస్తూ కేరళ కాంగ్రెసునాయకుడు కేళప్పన్ ఈవిధంగా చెప్పారు.

"ఐక్య కేరళం అనేది ఒకచిన్న ఫెడరేషన్‌గా పనిచెయ్యాలనే భావాన్ని అంగీకరించను. తిరువాన్కూర్, కొచిన్, మలబారుల స్వార్థపర్థలు వేరువేరుగా వుంటాయనడం అబద్ధం. మూడు కూడ ఒకే ఒకదేశంగా కలిసిపోవాలి. ప్రజలు తక్కువగావున్న చోట్లకు ఎక్కువగావున్న ప్రదేశాలనుండి ప్రజలువచ్చి నివసించేటందుకు అభ్యంతరం వుండరాదు. అల్పసంఖ్యాకులకు ఐక్యకేరళములో రక్షణలు యివ్వబడతాయి.

"కేరళదేశంయొక్క అభివృద్ధికి ఐక్యకేరళం అవసరమని ప్రకటించిన కొచిన్ రాజా బుద్ధిశాలిత్వానికి అభినందనాలు. ఆ విషయంలో తిరువాన్కూరు ప్రభుత్వం ఇచ్చిన సమాధానం, ఆరోపణలు అర్థంలేని మాటలు మాత్రమే తిరువాన్కూరు ప్రజలకు బాధ్యతాయుత ప్రభుత్వంలేదు. తిరువాన్కూరు మహారాజా ప్రజాభిప్రాయానికి తలవొగ్గకుంటే ఆయన పాలన ఎంతోకాలం సాగదు.

"తిరువాన్కూరు స్వతంత్రరాజ్యం కాజాలదు. భారతయూనియన్‌లో అది చేరితీరాలి. భారతదేశంలో ఎక్కడా నిరంకుశాధికారాన్ని మిగలనియ్యం. తిరువాన్కూరులో ప్రవేశపెట్టదలచిన నూతన రాజ్యాంగం వట్టిచెత్త. ప్రజలుదానిని వ్యతిరేకిస్తారు. తిరువాన్కూరు ప్రజల తరపున కేరళ ప్రజానీకం వుంది.

"ఐక్య కేరళం ఏర్పడాలంటే కొచిన్, తిరువాన్కూరులలో బాధ్యతాయుత ప్రభుత్వాలు ఏర్పడాలి దక్షిణ కెనరా, కూర్గు, నీలగిరి ప్రజలుకూడ ఐక్యకేరళలో కలిసి సుఖవంతులు కావాలని నా కోరిక."

కాంగ్రెసు అధ్యక్షుని సుముఖత

ఐక్య కేరళ మహాసభకు అనేకమంది సుప్రసిద్ధనాయకులు అభినందన సందేశాలు పంపారు. దానిలో కాంగ్రెసు అధ్యక్షులు ఈ విధంగా సందేశం పంపారు

"విడిపోయివున్న కేరళభాగాలు ఏదో ఒక రోజున ఏకం కాగలవని నా ఆశ. ఆర్థిక, వైజ్ఞానిక సమస్యలతో నిమిత్తం లేకుండా ప్రత్యేకభాష మాట్లాడే ప్రదేశాలను ఒక్కొక్క రాష్ట్రంగా చేయాలనే అభిప్రాయాన్ని నేనంగీకరించను. కాని, కేరళదేశము ఏకము కావాలనే దానికి నేను సుముఖుడనే."

కొచిన్‌రాజుకు ప్రకాశంగారి పొగడ్త

ఐక్య కేరళ మహాసభకు వెళ్ళిన శ్రీ ప్రకాశంగారు సభలో ఇలా చెప్పారు:

"ప్రజలకు పూర్తిబాధ్యత వాగ్దానం చేసిన మొట్టమొదటి సంస్థానాధిపతి కొచిన్‌రాజా. ఆయన శాంతి–భద్రతలశాఖను, ఆర్థికశాఖను కూడప్రజలకు వాగ్దానం చెయ్యాలని నా కోరిక."

సంస్థానాలలోకూడ అభివృద్ధిని కోరేవి వున్నట్లుగా మాదిస్తూ తిరువాన్కూరు రాజా, మంత్రి తమ అభిప్రాయాలను పునరాలోచించి, అభివృద్ధికర సంస్థానాల సరసకిరావాలని విజ్ఞప్తి చేశారు.

సభకు యూరోపులో వందిత నెహ్రూ ప్రతినిధి వి. కె. కృష్ణమీనన్ కూడ హాజరయ్యారు. 1500 మంది ప్రతినిధులు మలబారు, కొచిన్, తిరువాన్కూరులనుండీ, భారతదేశంలోని ఇతర ప్రాంతాలనుండి సభకు వచ్చారు.

సంబంధించిన పార్లమెంటరీ కార్యదర్శి సమాధానం ఇస్తూ ఆ అశాంతి 144 సెక్షను ప్రయోగంతో అణచివేశామంటూ ఇలా చెప్పారు:

"దోఅర్సు తోటలలోని కూలీలు తమ్మూ నిష్ఠుల ప్రోత్సాహంతో ఎక్కువ జీతాలకావాలనీ, రేషన్లు ఎక్కువ చెయ్యాలనీ, ఆందోళన ప్రారంభించారు. తమ జీతాలు, రేషన్లు అపహరిస్తున్నారనిచెప్పి కొందరు గుమాస్తాలను, రేషన్ వుద్యోగులను తొలగించాలని పట్టుపట్టారు. కొన్నితోటలలో గుమాస్తాలను కొట్టారు. దానితో 144 సెక్షన్‌ప్రయోగించడంతో పరిస్థితులు శాంతించాయి. ఆ అశాంతి అంతరించింది."

తిండి కావాలనడం తిరుగుబాటేనట

1:4 సెక్షనుతో అణచివేశామని బెంగాల్ అసెంబ్లీలో ప్రగల్భం

కలకత్తా, ఏప్రిల్ 26

జల్పయీగురి జిల్లాలోని తేయాకుతోటలలో ఫిబ్రవరినెలలో కార్మికులు తిరుగుబాటు చేశారనే ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా

ఎర్రచక్కెర ధర పెంపుచేశారు

మద్రాసు, ఏప్రిల్ 26

ఎర్రచక్కెర ఇంపీరియల్ మణుగుకు రు 3 రూపాయలు ధర పెంచుతూ మద్రాసు ప్రభుత్వం ఆజ్ఞలు జారీచేసింది.

ఇ తరుపూర్వం ఎర్రచక్కెరధర కూడా బెల్లంధరతో సమానంగానే నిర్ణయించారు. దాని తయ్యారీలో ఎక్కువ ఖర్చు అవుతుంది గనక ధర పెంచాలని ఆందోళన జరిగింది. ఇప్పుడు ధర పెంచారు.

దొడ్డు మొదలగు వస్తువుల ధరలను కంట్రోలుచేసే అధికారం కలెక్టర్ల చేతులనుండి తొలగిస్తూ మద్రాసు ప్రభుత్వం ఆజ్ఞలు జారీచేసింది. 1944 జనవరి 21 వ తారీఖున ఆ అధికారాలను మద్రాసు ప్రభుత్వం ఇచ్చింది.

అనంతపురం జిల్లాలో రైతుల నుండి ధాన్యాలను, అపరాలను సేకరించడం సందర్భంలో అనంతపురం జిల్లా కలెక్టరు ప్రకటించిన ఆజ్ఞలను కూడ ప్రభుత్వం రద్దు చేసింది. ధాన్యాలను హోల్‌సేల్ కోఆపరేటివ్ సొసైటీలకుగాని, కలెక్టరు అనుమతి పొందినవారికిగాని మాత్రమే అమ్మవలెననే అనంతపురం జిల్లాకలెక్టరు ఆజ్ఞను కూడా ప్రభుత్వం రద్దుచేసింది.

(మొదటి పేజీ తరువాయి)

"భారతదేశంనుంచి, మూరప్పు నుంచి, ఆశియా దేశాలనుంచి నెట్టివేయబడుతూన్న సామ్రాజ్యవాదపిశాచి సమయం చిక్కేవరకూ తలదాచుకొని ప్రపంచాన్ని యుద్ధజ్వాలలోనికి ఈడ్చేందుకై దక్షిణాఫ్రికాను ఏరుకొంది. నిప్పును మిగల్చరాదు. సామ్రాజ్యవాదం ఎక్కడ మిగిలినా ప్రపంచ ప్రజలకు నష్టమే. దానిని దక్షిణాఫ్రికాలో కాలూనుకోనివ్వడం ప్రపంచానికి నష్టం. ఆబాధ్యతను గుర్తించాం. మేం చేస్తూన్న పోరాటం మాఒక్కరికేకాదు. ఇది ప్రపంచ ప్రజలపోరాటం. ఆ పోరాటంలో మా ఐక్యశక్తి విజయం పొందితీరుతుంది."

తర్వాత మిత్రరాజ్యసమితిని ధిక్కరిస్తూ రంగుద్వేషం పురిగొల్పుతూన్న స్మట్సు నిరంకుశ ప్రభుత్వాన్ని ఖండిస్తూ, అక్కడి భారతీయుల పోరాటం యెడల సానుభూతి తెలుపుతూ సభలో తీర్మానం ఆమోదించారు. అధ్యక్షుని వందనాలతో సభ ముగిసింది.

Edited, Printed & Published by Katragadda Balagopala Rao at the Prajasakti Press, Mogalrajapuram, Bezwada.

END OF ISSUE